

గురుపౌర్ణమి సందర్భంగా దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక అలంకరణలో సాయిబాబా.. బారులు తీరిన భక్తులు



## సాయిచంద్‌కు నివాళి




చంపాపేట, జూలై 3: ప్రజా కళాకారుడు, తెలంగాణ మలి దశ ఉద్యమ ముద్దుబిడ్డ, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని ఉద్యమకారులు రామ్, లక్ష్మణ్ అన్నారు. చంపాపేట సీపీఎస్ స్కూల్ ఆవరణలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద సాయిచంద్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌస్, పాండు, విక్రమ్, ఈశ్వర్‌గుప్తా, నాగేశ్, మహ్మద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం



లయన్స్‌క్లబ్ ఆఫ్ నల్లగొండ గ్రేటర్ అధ్యక్షుడిగా నియమితుడైన శ్రీశైలానికి బాధ్యతలను అప్పగిస్తున్న లయన్ మోహన్‌రావు తీగల

మన్సూరాబాద్, జూలై 3: ఎల్బీనగర్‌లోని హిమగిరిగార్డెన్‌లో సోమవారం సాయంత్రం లయన్స్‌క్లబ్ ఆఫ్ నల్లగొండ గ్రేటర్ క్లబ్ 12వ చార్టర్‌నేట్, 13వ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ నల్లగొండ గ్రేటర్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లయన్ శ్రీశైలం పున్న, కార్యదర్శి లయన్ రవీంద్రబాబు, కోశాధికారిగా లయన్ రాజేశ్వర్‌రెడ్డి నియమితులయ్యారు. మల్టిపుల్ డిస్ట్రిక్ 320 చైర్‌పర్సన్ పీఎంజేఎఫ్ లయన్ మోహన్‌రావు తీగల, ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ గవర్నర్ ఈఆర్. ప్రభాకర్‌రెడ్డి, లయన్ డాక్టర్ మోహన్‌రెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై నూతన కార్యవర్గంతో ప్రమాణాస్వీకారం చేయించారు.



దిల్‌సుఖ్‌నగర్ షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి, తదితరులు

# వైభవంగా గురుపౌర్ణమి

**ఎల్బీనగర్ నియోజకవర్గంలోని సాయిబాబా ఆలయాల్లో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే భక్తులు బాబాను దర్శించునేందుకు బారులు దీరారు. ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయడంతో పాటు పోలీసులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టారు. దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా ఆలయంలో మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.**

- **పోటెత్తిన భక్తులు.. ఆలయాలు కిటకిట**
- **సాయినామ స్మరణతో మార్మోగిన ఆలయాలు**
- **దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా ఆలయ పూజల్లో పలువురు ప్రముఖులు**
- **ప్రత్యేక పూజలు చేసిన మంత్రి సబితాఇంద్రారెడ్డి**

ఎల్బీనగర్/వనస్థలిపురం/చంపాపేట/మన్సూరాబాద్, జూలై 3 : గురుపౌర్ణమి సందర్భంగా సోమవారం ఎల్బీనగర్ నియోజకవర్గంలోని సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దక్షిణ షిర్డీగా బాసిల్లుతున్న దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యాక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కమలారెడ్డి దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం సాయిబాబా ట్రస్ట్ చైర్మన్ గుండ మల్లయ్య దంపతులు శాలువాతో సత్కరించి సాయిబాబా చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ముద్రబోయిన శ్రీనివాస్‌రావు, భవానీప్రవీణ్‌కుమార్, ఆలయ ప్రధాన కార్యదర్శి లక్ష్మీదుర్గతో పాటు పలువురు ట్రస్ట్ ప్రతినిధులు, నాయకులు బేర బాలకిషన్, కొండల్‌రెడ్డి, మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

- చైతన్యపురి ఫణిగిరి కాలనీ వెంకటసాయినగర్‌లోని సాయి సన్నిధి ఆలయంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఎన్.శ్రీనివాస్ నాయుడు ఎమ్మెల్యే దంపతులను సత్కరించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం సమయంలో సాయిబాబా పల్లకీ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు హరి శంకర్, నర్సింహ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.
- బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ శ్రీబాలాజినగర్‌లోని ఆలయంలో ముడుపు సందీప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాయత్రినగర్ బ్యాంకు కాలనీలోని బాబా ఆలయంలో కాలనీ అధ్యక్షురాలు సరస్వతి ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న, మారుతమ్మ పూజలు నిర్వహించారు. విజయపురి కాలనీ ఫేజ్-1లోని బాబా ఆలయంలో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
- శ్రీరామ్‌నగర్‌కాలనీలోని సాయిబాబా దేవాలయంలో కార్పొరేటర్, ఆలయ కమిటీ చైర్మన్ కొప్పుల నర్సింహారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్‌నగర్ కాలనీ అధ్యక్షుడు కొప్పుల ఉపేందర్‌రెడ్డి, శ్రీరామహిల్స్‌కాలనీ అధ్యక్షుడు ఎం.నర్సింహారెడ్డి, కాలనీవాసులు సాయినాథ్, రాంచంద్రారెడ్డి, మోహన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, నాయకులు యంజాల జగన్, నవీన్‌గుప్తా, కడారి యాదగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.
- చంపాపేట డివిజన్ పరిధిలోని షిరిడీ సాయిబాబా మందిరంలో చంపాపేట మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందు కుమార్, శ్రీనివాస శర్మ తదితరులు పాల్గొన్నారు.



గురుపౌర్ణమి సందర్భంగా దక్షిణ షిర్డీ దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా దేవాలయంలో పూజల అనంతరం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దంపతులకు సాయిబాబా చిత్రపటాన్ని బహూకరిస్తున్న ఆలయ ట్రస్ట్ చైర్మన్ గుండ మల్లయ్య, చిత్రంలో మాజీ కార్పొరేటర్లు ముద్రబోయిన శ్రీనివాస్‌రావు, ప్రవీణ్ తదితరులు

**IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT:: AT: L.B.NAGAR**
O.P.NO. 13 OF 2023
Between:
SMT.VEMULAPALLI SARADA DEVI & others ...PETITIONERS
AND
**1) ALL CONCERNED**
**2) THE MANAGER**
HDFC BANK LTD ...RESPONDENTS
TO
ALL CONCERNED ....RESPONDENT No.1
**NOTICE TO WHOMSOEVER IT MAY CONCERN**
Please take notice all the persons whomsoever it may concern that the Petitioners filed the above petition for grant of Succession Certificate in their favour and all concerned persons hereby informed through this notice to appear before the Hon'ble Principal Senior Civil Judge, Ranga Reddy District, At:L.B.Nagar either personally or through Advocate on 27-07 2023 at 10:30 a.m., if any body having any objection interest claims to raise before the court, failing which the Hon'ble Court shall proceed further as per law.
(By Order of the Hon'ble Court)
Sd/- **V.SRINIVAS**
**P.SRINIVAS**
**ADVOCATE**
Resi:H.No.8-2-268/C/10
Road No.3, Arora Colony
Banjara Hills, Hyderabad-34
Cell: 9948086465

**NOTICE**
**IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT JUDGE, R.R. DISTRICT :: AT: L.B.NAGAR**
O.S.No. 625 OF 2022
Between:
Smt.Kummarapalli Manjula & others ... Plaintiffs
And
Burla Ramakistaiah & others ... Defendants
To
1) Unique Villas Private Limited, Off. at: No.459, Road No.12, Banjara Hills, Hyderabad-34, Represented by its Managing Director Ramadugu Ramdev Rao, S/o. Narayanaa Rao, R/o. H.No. 8-2-293/82, L/81/C, MLA Colony, Road No.12, Banajara Hills, Hyderabad. (D-7)
2) Vujjini Surendhar Rao, S/o.Pravath Rao, R/o. Plot No. 55, Shanthi Nagar, Vanasthalipuram, Hyderabad (D-8).
3) D.Suneetha Reddy, D/o.N.Nanda Reddy, R/o. Plot No.77, Venkateshwara Enclave, New Jeedimetla, Quthbullapur, Hyderabad (Medchal-Malkajgiri District)-55. (D-10)
It is hereby informed you that the above case is filed by the plaintiff against you and others for partition and separate possession of the suit schedule properties and the case is posted for your appearance on 20-07-2023, hence you shall attend the Hon'ble Court on that day at 10-30 a.m., in person or through your counsel, otherwise the Hon'ble Court may further proceed with the case according to law.
**//BY ORDER OF THE COURT//**
**DEEPAK CHOWDARY**
Advocate,
Flat No. 101, Krishnaveni Pride, Kamapaluri Colony, Hyderabad-45. Mob: 9985321116

**NOTICE**
**IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT JUDGE, R.R. DISTRICT:: AT: L.B.NAGAR**
I.A.No. 516 of 2022
In
O.S.No. 625 of 2022
Between:
Smt.Kummarapalli Manjula & others ...Petitioners/Plaintiffs
And
Burla Ramakistaiah & others ...Respondents/Defendants
To
1) Unique Villas Private Limited, Off. at: No. 459, Road No.12, Banjara Hills, Hyderabad-34, Represented by its Managing Director Ramadugu Ramdev Rao, S/o. Narayanaa Rao, R/o. H.No. 8-2-293/82, L/81/C, MLA Colony, Road No.12, Banajara Hills, Hyderabad. (R-7)
2) Vujjini Surendhar Rao, S/o.Pravath Rao, R/o. Plot No. 55, Shanthi Nagar, Vanasthalipuram, Hyderabad (R-8).
3) D.Suneetha Reddy, D/o.N.Nanda Reddy, R/o. Plot No.77, Venkateshwara Enclave, New Jeedimetla, Quthbullapur, Hyderabad (Medchal-Malkajgiri District)-55. (R-10)
It is hereby informed you that the above case is filed by the plaintiff against you and others for partition and separate possession of the suit schedule properties and the I.A. is filed restraining the Respondents from alienating the suit lands and the case is posted for your appearance on 20-07-2023, hence you shall attend the Hon'ble Court on that day at 10-30 a.m., in person or through your counsel, otherwise the Hon'ble Court may further proceed with the case according to law.
**//BY ORDER OF THE COURT//**
**DEEPAK CHOWDARY**
Advocate,
Flat No. 101, Krishnaveni Pride, Kamapaluri Colony, Hyderabad-45. Mob: 9985321116